
కాకినాడలో జెండా వందనం చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
కాకినాడ


తూర్పుగోదావరి


కోనసీమ


అల్లూరి జిల్లా

మదిమదిలో దేశభక్తి ఉప్పొంగింది.. జైహింద్.. జైహింద్ నినాదాలతో మార్మోగింది.. వినువీధిలో మువ్వన్నెల జెండాను చూస్తూ జనం మురిసిపోయారు.. మరికొంత మంది తమ గుండెలపై జెండాను మోస్తూ గర్వంగా ఫీలయ్యారు.. ఎక్కడ చూసినా.. ఎటు చూసినా జనం మువ్వన్నెల సందడిలో మునిగితేలారు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా కేంద్రంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జెండాను ఎగురవేశారు. తూర్పుగోదావరి జిల్లాలో మంత్రి కందుల దుర్గేష్, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో మంత్రి వాసంశెట్టి సుభాష్, అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలెక్టర్ దినేష్‌కుమార్ జెండా ఎగురవేశారు.

అభివృద్ధే.. ధ్యేయం


మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్


ఉమామనోవికాస కేంద్రం విద్యార్థులతో పవన్‌కల్యాణ్ ముచ్చట్లు


జాతీయ జెండాతో సెల్యూట్ చేస్తున్న చిన్నారులు

- కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమం
- హామీలన్నీ నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నాం
- కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో డిప్యూటీ సీఎం పవన్

ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం




కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గౌరవవందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్


సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గడచిన ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నామని వివరించారు. కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకుముందు జిల్లా పోలీసుశాఖ నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పవన్ ప్రసంగిస్తూ జిల్లా అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను శాఖలవారీగా వివరిస్తూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా జిల్లాలో 1,50,475 మంది రైతులకు రూ.102కోట్లు తొలివిడతగా జమ చేశామన్నారు. 'స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు 187 ప్రత్యేక బస్సుల్లో ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందిస్తున్నాం. తల్లికి వందనం పథకం ద్వారా 2,79,312మంది విద్యార్థుల తల్లులు ఖాతాల్లో ఒకొక్కరికి రూ.13వేలు జమ చేసి ఇచ్చిన హామీని నెరవేర్చాం. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న 5వేల మంది యోగా శిక్షకులు, 8లక్షల ప్రజలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నా. నెల నెలా 2,69,148మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద రూ.116కోట్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం ఇది. ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో రూ.118.46 కోట్ల వేతనాల కోసం ఖర్చుచేసి తద్వారా రూ.93కోట్లు మెటీరియల్ కాంపొనెంట్ నిధుల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహించాం. ఇప్పటివరకు జిల్లాలో 107 జాబ్ మేళాలు నిర్వహించి ఏడు వేలమంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాం. ప్రతి నియోజకవర్గంలో స్కిల్ హబ్, పార్లమెంట్ పరిధిలో జేఎన్‌టీయూ కాకినాడలో స్కిల్ కాలేజ్ ప్రారంభించాం.' అని వివరించారు.

పీ4లో 90వేల బంగారు కుటుంబాలు

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4 పథకం కింద ఇప్పటివరకు జిల్లాలో 90,044 బంగారు కుటుంబాలను గుర్తించాం. వీరిలో ఇప్పటివరకు 74,658 కుటుంబాలను 12,501మంది మార్గదర్శకులు దత్తత తీసుకుని వారి సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. జిల్లాలో ఈ నెలాఖరుకు 11,769 పేదల గృహాలు పూర్తి చేయబోతున్నాం. వీటిలోకి లబ్ధిదారులతో ఈనెలాఖరుకు గృహప్రవేశం చేయించబోతున్నాం. పేదలకు పెద్దదిక్కయిన జీజీహెచ్‌లో రూ.402కోట్లతో కొత్తగా ఓపీడీ, ఐపీడీ బ్లాకుల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. డిసెంబరు నాటికి జిల్లాకు 50 కొత్త విద్యుత్ బస్సులు రాబోతున్నాయి. మరోపక్క జిల్లాలో 1,241 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ ప్రక్రియను ఈనెలాఖరుకు పూర్తి చేస్తున్నాం. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల్లోని 1876 పాఠశాలలు, 141 కళాశాలల్లో చదువుతున్న 3,24,276 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను పరస్పరం సమన్వయపరుస్తూ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను ఒక పండగలా నిర్వహించాం. జిల్లాలో 11 అన్న క్యాంటీన్ల ద్వారా పట్టణాల్లో పేదలకు రూ.5కే ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం ఇది. జిల్లాలోని గృహ విద్యుత్ వినియోగదారులపై భారాన్ని తగ్గించేందుకు ప్రతి నియోజకవర్గంలో పదివేలగృహాలపై పీఎం సూర్యఘర్ కింద రూఫ్ టాప్ సోలార్ యూనిట్ల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టాం. ఇప్పటివరకు 10వేలమంది వీటి కోసం దరఖాస్తు చేసుకోగా 2,148మంది తమ ఇంటి పైకప్పులపై సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నారు.' అని వివరించారు.




కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో బస్సు కండక్టర్లతో డిప్యూటీ సీఎం పవన్.. వేదిక వద్ద పవన్ భార్య అన్నా


ఆర్టీసీ ఉచిత బస్ పథకం ప్రారంభంలో కలెక్టర్ షణ్మోహన్ చిత్రంలో ఎంపీలు సానా సతీష్, తంగెళ్ల ఉదయశ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల, ఎమ్మెల్యేలు కొండబాబు, నానాజీ తదితరులు

రైట్..రైట్.. ఆర్టీషీ!



కాకినాడ జిల్లాలో మహిళల ఉచిత బస్ పథకం ప్రారంభించిన కలెక్టర్

- కాకినాడ జిల్లాకు 177 బస్‌లు
- మహిళల అభ్యున్నతికే ఉచితం
- కలెక్టర్ షణ్మోహన్
- మహిళలతో బస్‌లు కిటకిట

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో శుక్రవారం సాయంత్రం స్త్రీ శక్తి పథకం ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందన్నారు. కాకినాడ జిల్లాలో 177 బస్సులను మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి కేటాయించామన్నారు.రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అందుబాటులోకి తేవడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో దాదాపు 90 శాతం నెరవేర్చినట్టు తెలిపారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన మాటకు కట్టుబడి భారమైనా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన రవాణా అధికారి ఎం.శ్రీనివాసు, ఇతర ప్రజాప్రతినిధులు మహిళామణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు వరం..



ఉచిత బస్సు పథకం మహిళలకు వరం. విజయవాడ వెళదామని బయలుదేరా.. మాలాంటి మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఆర్థిక భారం తగ్గనుంది.

- జ్యోతి, కాకినాడ

ఆనందంగా ఉంది..



ఈ రోజు మధ్యాహ్నం ఏలేశ్వరం నుంచి కాకినాడకు రూ.70లు చెల్లించి టిక్కెట్టు తీసుకున్నా.రాత్రి 8 గంటలకు తిరుగు వస్తుంటే ఉచితంగా ప్రయాణిస్తున్నా. ఆనందంగా ఉంది. **- బొమ్మ రాధ**

చాలా ఉపయోగం..

మహిళలకు చాలా ఉప యోగంగా ఉంటుంది. మహిళలు ఎక్కువగా ప్రయాణాలు చేయవచ్చు. పుణ్యక్షేత్రాలకు మహిళలు ఎక్కువగా వెళతారు.ఇక బస్‌లు ఖాళీగా ఉండవు.. ప్రభుత్వం కూడా మా పట్ల కొంచెం సానుకూలంగా ఉండాలని ఆశపడుతున్నాం.

- జి.వరలక్ష్మి, ఆర్టీసీ కండక్టర్, కాకినాడ

చాలా ఉపయోగం..



ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టడం చాలా సంతోషం. మహిళలు ఉచితంగా రాకపోకలు సాగించవచ్చు. మహిళలు స్వయం ఉపాధికి ఈ పథకం ఎంతో మేలు చేస్తోంది.

- మామిడి లలిత, ఏలేశ్వరం


చంద్రన్నా.. ఇది మా విక్టరీ : ఆర్టీసీ బస్ నుంచి మహిళల అభివాదం

205మందికి..

ఉత్తమ సేవా పురస్కారాలు

- అందజేసిన డిప్యూటీ సీఎం పవన్

కలెక్టరేట్(కాకినాడ)/కాకినాడ సిటీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉత్తమ సేవలందించిన 205మంది ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఉత్తమ సేవా పురస్కారాలను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అందజేశారు. కాకినాడ పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఈ పురస్కారాలు ఇచ్చి ఘనంగా సత్కరించారు.

జిల్లాస్థాయి అధికారులు వీరే: ఏ.శ్రీనివాసరావు(బీసీ కార్పొరేషన్ ఈడీ), కె.శ్రీరమణి (పెద్దాపురం ఆర్డీవో), ఎస్.మల్లిబాబు(కాకినాడ ఆర్డీవో), ఎన్‌వీవీ సత్యనారాయణ(హౌసింగ్ పీడీ), ఎన్.శ్రీధర్(జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్), డాక్టర్ అలీ(జిల్లా ఆయూష్ అధికారి), కె.పెద్దిరాజు(హేండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ అధికారి), బి.శ్రీనివాసరావు(డీఎస్‌డీవో), జి.ప్రసాద్ (ఏపీఈపీడీసీఎల్ ఎస్‌ఈ), గణపతి(జిల్లా పరిశ్రమలశాఖాధికారి), సీహెచ్‌ఎస్‌వీ ప్రసాద్(లీడ్ బ్యాంకు మేనేజర్), వి.రవికుమార్(డీపీవో), శ్రీనివాస్(పంచాయతీరాజ్ ఎస్‌ఈ), ఎంవీఎస్ శంకర్‌రావు(పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ), ఎం.శ్రీనివాసరావు(జిల్లాప్రజారవాణాశాఖ అధికారి), జేఎస్‌యూ లక్ష్మి(జిల్లా రిజిస్ట్రార్), జి.కంఠు(ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ),పి.రమేష్(డీఈవో), శేషగిరి(ఇరిగేషన్ ఈఈ), కె.శ్రీనివాస్(డీసీఎంఎస్ మేనేజర్) సేవా పురస్కారాలు తీసుకున్నారు. వీరితోపాటు మరో 185మంది ప్రభుత్వ ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు, ప్రముఖులకు సేవా పురస్కారాలను అందజేశారు.


డిప్యూటీ సీఎం నుంచి అవార్డులు తీసుకుంటున్న శ్రీనివాసరావు, మల్లిబాబు, సత్యనారాయణ, శ్రీధర్, పెద్దిరాజు


అవార్డులు తీసుకుంటున్న శ్రీనివాస్‌కుమార్, జి.ప్రసాద్, గణపతి, సీహెచ్‌ఎస్‌వీ ప్రసాద్, రవికుమార్, శంకర్రావు


అవార్డులు తీసుకుంటున్న ఎం.శ్రీనివాసరావు, జేఎస్‌యూ లక్ష్మి, కంఠు, పి.రమేష్, కె.రమణి, సాయిఈశ్వర్

ఆకట్టుకున్న స్టాల్స్

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):కాకినాడ పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో వివిధశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్ వీటిని సందర్శించారు. వ్యవసాయశాఖ, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, అటవీశాఖ, ఉద్యానశాఖ, ఎక్సైజ్ శాఖ, జిల్లా పోలీసుశాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ప్రదర్శనలో ఉంచారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన


ప్రథమ బహుమతి సాధించిన జిల్లా విద్యాశాఖ శకటం

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్, ఎన్‌సీసీ, దళాలు నిర్వహించిన సంప్రదాయ కవాతు అలరించింది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాలు ప్రభుత్వ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని ప్రదర్శించాయి. తొలుత దేవదాయశాఖ ఆధ్వర్యంలో అన్నవరం సత్యనారాయణస్వామి ఆలయ శకట ప్రదర్శన జరిగింది. తదుపరి ప్రజారవాణాశాఖ స్త్రీశక్తి పథకం, విద్యాశాఖ తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, పౌరసరఫరాలశాఖ దీపం-2, వ్యవసాయశాఖ అన్నదాత సుఖీభవ, ముఖ్య ప్రణాళికాశాఖ జీరో పావర్టీ పీ4, జిల్లా నీటి యాజమాన్య సంస్థ(పల్లె పండుగ పంచాయతీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం), పిఠాపురంప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(పాడా) శకటాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కవాతు, శకటాల ప్రదర్శనకు బహుమతులు అందజేశారు. ఈ ప్రదర్శనలో ఉత్తమ కవాతుకుగాను ప్రథమబహుమతి ఏఆర్ పోలీస్ కంటింజెంట్, ద్వితీయ బహుమతిని ఎన్‌సీసీ నావెల్ యూనిట్, ప్రత్యేక బహుమతి బ్యాండ్ మేనేజర్ భాస్కరరావుకు అందించారు. ఉత్తమ శకటాల ప్రదర్శనగాను జిల్లావిద్యాశాఖకు ప్రథమ బహుమతి, పీ4 ద్వితీయ, పాడా తృతీయ బహుమతులను కైవసం చేసుకున్నాయి.

విభిన్న ప్రతిభావంతులతో పవన్ ముచ్చట్లు

కలెక్టరేట్(కాకినాడ),ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కాకినాడ ఉమామనోవికాస కేంద్రంలో ఉన్న విభిన్న ప్రతిభావంతులు, బధిరులతో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రత్యేకంగా ముచ్చటించారు. స్వాతంత్ర్య వేడుకల్లో సభావేదిక నుంచి కిందికి దిగి పరేడ్ మైదానంలోకి వెళ్లారు. వారిని దగ్గరికి తీసుకుని ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విభిన్నప్రతిభావంతులకు అందుతున్న సాయంపై కలెక్టర్ షాన్‌మోహన్‌ను అడిగి తెలుసుకున్నారు. విభిన్న ప్రతిభావంతులు చేసిన నృత్యానికి ప్రత్యేకంగా పవన్ అభినందించారు.

సెల్ఫీకోసం ఎగబడిన ప్రజలు

స్వాతంత్ర్య వేడుకల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సెల్ఫీ దిగడం కోసం అభిమానులు ఫోన్లు తీసుకుని ఎగబడ్డారు. స్వాతంత్ర్య వేడుకలు ముగిసిన తర్వాత పవన్ సభాస్థలం నుంచి కిందికి దిగారు. ఆ సమయంలో పక్కనే ఉన్న గ్యాలరీలో అభిమానులు, జనం పవన్‌తో సెల్ఫీ దిగేందుకు మొబైల్‌ఫోన్లు తీసుకుని కేరింతలు కొట్టారు. వారి ఉత్సాహం చూసిన పవన్ వారి గ్యాలరీ దగ్గరికే వచ్చి కొంతమంది సెల్ఫీలు తీసుకునే అవకాశం ఇచ్చారు.

షెడ్యూల్‌కు ముందే పయనం

అధికారికంగా ప్రకటించిన షెడ్యూల్‌కు ముందే డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సభావేదిక నుంచి బయలుదేరి వెళ్లారు. కాకినాడ పోలీసు పెరేడ్ మైదానంలో ఉదయం 9గంటలకు జెండా ఆవిష్కరణ ప్రారంభమైంది. తర్వాత ప్రసంగం, పురస్కారాలు అందజేసి డిప్యూటీ సీఎం పవన్ ఉదయం 10.40గంటలకు సభావేదిక నుంచి దిగారు. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 12గంటలకు వెళ్లాల్సి ఉండగా అమరావతి కార్యక్రమాల నేపథ్యంలో ముందే బయలుదేరారు.

ఉధృతంగానే సుద్దగడ్డ వరద


గొల్లప్రోలు వెళ్లే రహదారిపై సుద్దగడ్డ వరద నీటి వల్ల నిచ్చెనపైనుంచి రాకపోకలు సాగిస్తున్న స్థానికులు

గొల్లప్రోలు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సుద్దగడ్డ వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో గొల్లప్రోలు వద్ద సుద్దగడ్డ(కొండ) కాలువ ఉప్పొంగి ప్రవహిస్తోంది. పట్టణ శివారులోని కొత్తకాలనీకి వెళ్లేందుకు నిర్మించిన ప్రత్యామ్నాయ రహదారిపై వరద నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో రాకపోకలు రెండోరోజు నిలిచిపోయాయి. దీనితో ప్రజలు నిచ్చెనలు ఎక్కి బ్రిడ్జి దాటి కాలనీ నుంచి వెళ్లడం, బయటకు రావడం చేస్తున్నారు. వృద్ధులు దాటలేక అవస్థలు పడుతున్నారు. గొల్లప్రోలు, తాటిపర్తి, లక్ష్మీపురం, సీతానగరం, చేబ్రోలుల్లో వరి, కాయగూరలు, పత్తి పంటపొలాలు ముంపులో కొనసాగుతున్నాయి. వరినాట్లు కుళ్లిపోయే ప్రమాదముందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొల్లప్రోలు-తాటిపర్తి పంచాయతీరాజ్ రహదారి, చేబ్రోలు-మల్లవరం, చెందుర్తి-తాటిపర్తి రోడ్డుల్లో వరద నీరు ప్రవహిస్తోంది. చేబ్రోలు-మల్లవరం మధ్య వరద నీటిలోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు.

పెరుగుతోన్న గోదావరి

ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి 2,51,618 క్యూసెక్కుల దిగువకు విడుదల


కాటన్ బ్యారేజ్ నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

ధవళేశ్వరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావం కారణంగా కురుస్తున్న వర్షాలతోపాటు ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో గోదావరి స్వల్పంగా పెరుగుతూ ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి 2.29లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి ప్రవహించగా సాయంత్రానికి బ్యారేజీ 175 గేట్లను అరమీటరు మేర ఎత్తి 2,51,618 క్యూసెక్కులను దిగువకు విడిచిపెట్టారు. దీంతో ధవళేశ్వరంగా వద్ద గోదావరి నీటి మట్టం 10.50 అడుగులుగా నమోదయింది. ప్రస్తుతం పరిస్థితుల్లో మరో 30వేల క్యూసెక్కులు వరకు ప్రవాహం పెరిగి ఆపై తగ్గుముఖం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. వ్యవసాయ అవసరాల కోసం కాటన్ బ్యారేజీ నుంచి 3 డెల్టాలకు 3200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన భద్రాచలం వద్ద స్వల్పంగా పెరుగుతున్న నీటి మట్టం 26.80 అడుగులకు చేరుకుంది.


పోశమ్మ గండి వద్ద పెరుగుతోన్న గోదావరి

వరద నీటిలోనే గండిపోశమ్మ ఆలయం

దేవీపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరికి వరద నీరు చేరి అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో గోదావరి పరివాహక ముంపు ప్రాంతాలైన కొండ మొదలు, నడిపూడి, కచ్చులూరు, తాళ్లూరు, సుద్ధకొండ, తెలిపేరు, మంటూరు, మడిపల్లి, అగ్రహారం, మూడపాడు, తోయ్యేరు, పూడిపల్లి తదితర గ్రామాలను అనుకుని ప్రవహిస్తోంది. పుణ్యక్షేత్రమైన స్వయంభూ మాత్రశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వరద నీటిలోనే ఉంది. ఈ వరద ఇలానే కొనసాగితే శనివారం సాయంత్రానికి అమ్మవారి ఆలయ గోపురాన్ని తాకే ఆవకాశం ఉంది. గత 2 నెలల నుంచి గోదావరి వరద ఆలయాన్ని తాకడంతో అమ్మవారి దర్శనాన్ని ఆలయ అధికారులు నిలుపుదల చేశారు. పాపికొండల విహారయాత్రకు వెళ్లే పర్యాటక బోట్లను వరద ఉధృతంగా ఉండడంతో అధికారులు గతంలోనే నిలిపారు.

సత్యదేవుడికి బస్సు బహూకరణ

రూ.32 లక్షల విలువైన బస్సును అందజేసిన అరబిందో ఫార్మా సంస్థ



అన్నవరంలో ఆలయానికి బస్సును అందజేస్తున్న అరబిందో ప్రతినిదులు

అన్నవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా అన్నవరం సత్యదేవుడి దర్శనానికి విచ్చేసే భక్తులు రత్నగిరి నుంచి సత్యగిరికి ఉచితంగా ప్రయాణం చేసేందుకు అరబిందో ఫార్మా రూ.32 లక్షల విలువైన 42 మంది సిటింగ్ సామర్థ్యం కలిగిన బస్సును శుక్రవారం అందజేశారు. ఆ సంస్థ ప్రతినిధులు ఎం.రామకృష్ణ, జెవిఎన్.రెడ్డి ఈవో వీర్ల సుబ్బారావుకు అందజేశారు. కొండపై ప్రయివేట్ వాహనాల ధరల బాదుడుతో అధికారుల విన్నపానికి ఈ విరాళం అందించినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థప్రతినిదులను ఈవో అభినందించారు. ఈ బస్సును భక్తుల ఉచిత రవాణాకు వినియోగిస్తామని ఆలయ ఈవో తెలిపారు.

త్యాగధనుల స్ఫూర్తితో సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

స్వాతంత్ర్య వేడుకల్లో అల్లూరి కలెక్టర్


పాడేరులో మాట్లాడుతున్న కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్

పాడేరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎందరో త్యాగధనుల స్ఫూర్తితో జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ అన్నారు. స్థానిక తలారిసింగి ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా పీ4 విధానాన్ని అమలు చేయడానికి జిల్లాలో 92,214 నిరుపేద కుటుంబాలను గుర్తించామని, వారికి సహాయం, ప్రోత్సాహం చేసేందుకు మార్గదర్శిల ఎంపిక ప్రక్రియను కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటికే 21,613 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు 763 మంది మార్గదర్శిలను గుర్తించామన్నారు. గిరిజన సంక్షేమ విద్యాశాఖ ఆధ్వర్యంలో 61 వేల 13 మంది గిరిజన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు బాలికలకు గుత్తులపుట్టులో, బాలురకు దిగువమోదాపుట్టులో సూపర్-50 పేరిట ప్రత్యేక తరగతులు నిర్వహించామని, టెన్త్‌లో వారంతా 400 పైబడిన మార్కులు సాధించి, చక్కని విద్యా సంస్థల్లో చేరారన్నారు. జిల్లాలో విద్యాలయాల్లోని విద్యా కిట్‌లతోపాటు 1 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న 1,01,170 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధిచేకూరిందన్నారు. అలాగే జిల్లాలో 64 పీహెచ్‌సీలు, పాడేరులోని 200 పడకల ఆస్పత్రి, అరకులోయ, చింతపల్లిలో వంద పడకలు, ముంచంగిపుట్టులో 30 పడకల ఆస్పత్రుల్లో గిరిజనులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పర్యాటకాభివృద్ధిలో భాగంగా రూ.90 లక్షలతో చాపరాయి జలపాతం వద్ద వివిధ పనులు చేశామన్నారు. కొత్తపల్లి జలపాతాన్ని రూ.10 లక్షలతో, చెరువులవేనం వ్యూపాయింట్‌ను ఎంపీ లాడ్స్ నిధులు రూ.26.5 లక్షలతో అభివృద్ధి చేశామన్నారు. రానున్న నాలుగేళ్లలో కొత్త ఎకో టూరిజం కేంద్రాలు ఏర్పాటుకు రూ.10కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. ముందుగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్‌బర్దార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే.అభిషేక్‌గౌడ, సబ్‌కలెక్టర్ శౌర్యమన్‌పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డీఎఫ్‌వో పీవీ.సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జనసేన నేత వంపూరు గంగులయ్య, అధికారులున్నారు.

రత్నగిరిపై మువ్వన్నల రెపరెపలు



అన్నవరం దేవస్థానంలో జెండావందనం చేస్తున్న ఈవో సుబ్బారావు, సిబ్బంది

అన్నవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని కాకినాడ జిల్లా అన్నవరం సత్యదేవుడి సన్నిధిలో ఈవో వీర్ల సుబ్బరావు శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎందరో త్యాగదనుల ప్రతిఫలమే దేశస్వాతంత్ర్యమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ దేశసేవకు పాటుపడాలని కోరారు.

డిప్యూటీ సీఎంకు మెమెంటో

కాకినాడ జిల్లా పరేడ్‌లో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్‌ను శుక్రవారం అన్న వరం దేవస్థానం ఈవో సుబ్బారావు సత్యదేవుడి మెమెంటో, ప్రసాదం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. పరేడ్‌లో స్వామివారి ప్రచారరథం పుష్పాలంకరణపై ప్రశంసించారు.


డిప్యూటీ సీఎం పవన్‌ను సత్కరిస్తున్న ఈవో

అత్యాచారం కేసులో హోంగార్డు అరెస్ట్

14 రోజుల రిమాండ్

ముమ్మిడివరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అత్యాచారం కేసులో కాట్రేనికోన మండల పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న బీర నాగరాజును శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్టు ఎస్‌ఐ డి.జ్వాలాసాగర్ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న నాగరాజు హైవే మొబైల్ వాహనంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ముమ్మిడివరానికి యువతిని మోసం చేశాడు. పెళ్లికి నిరాకరించడంతో ఆమె ముమ్మిడివరం పోలీసులను ఆశ్రయించింది. ఆ యువతి ఫిర్యాదు మేరకు ముమ్మిడివరం సీఐ ఎం.మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి శుక్రవారం నాగరాజును అరెస్ట్ చేసి ముమ్మిడివరం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుచగా నాగరాజుకు జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహ్మతుల్లా 14 రోజుల రిమాండ్ విధించినట్టు ఎస్‌ఐ పేర్కొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి


యువకుడి మృతదేహం

తునిరూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు అనుమానాస్పదంగా మృతిచెందాడు. తుని-గుల్లిపాడు మధ్యలో యువకుడి తలకు బలమైన గాయాలు, కాళ్లు విరిగి మృతిచెంది ఉండడం గమనించిన రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలియలేదని, తెలిసినవారు తుని జీఆర్‌పీ ఎస్‌ఐ జి.శ్రీనివాసరావును 9491619020లో సంప్రదించాలని కోరారు.

భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

అధికసంఖ్యలో పాల్గొన్న మహిళలు


ద్రాక్షారామలో వ్రతాలు ఆచరిస్తున్న మహిళలు

ద్రాక్షారామ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో శ్రావణ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేలాది మంది మహిళా భక్తులు తరలివచ్చారు. అంచనాలకు మించి భక్తులు తరలిరావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. మహిళలకు దాతల సహకారంతో చీర, జాకెట్టు, వరలక్ష్మి రూపు, ఇతర పూజా సామగ్రి ఉచితంగా అందజేశారు. 2 విడతలుగా వ్రతాలు నిర్వహించారు. వేదికపై వరలక్ష్మీ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఆలయ వేదపండితులు, అర్చకస్వాములు వత్రం నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పందిళ్లలో మహిళలు వ్రతాలు ఆచరించారు. ఆలయ సిబ్బంది సేవలందించారు. కార్యక్రమాన్ని సహాయ కమిషనరు అల్లు వెంకట దుర్గాభవానీ పర్యవేక్షించారు.


సామర్లకోట భీమేశ్వరాలయంలో వ్రతాలు చేస్తున్న మహిళలు

సామర్లకోటలో...

సామర్లకోట, ఆగస్టు 15 (ఆంధ్ర జ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో బాలాత్రిపురసుందరి అమ్మవారి మందిరం ముందు వందలాది మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీవ్రత పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో వేదపండితులు సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబు, రాజగోపాలశర్మ, అంజిబాబు, వెంకన్న, వినయ్ వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారి చిత్రపటం ముందు పూజలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ కంటే జగదీష్‌మోహన్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. దాతలు బిక్కిన పరమేశ్వరసాయి సత్యనారాయణ తదితరుల సౌజన్యంతో అమ్మవారి రూపులు, తోరములు, గాజులు, పసుపు, కుంకుమ, తదితర పూజా ద్రవ్యములు అందజేశారు. నిత్యాన్నదాన పథకంలో భాగంగా సుమారు 1500 మంది భక్తులకు ప్రసాదాలను అందజేశారు.

ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో గోకివాడ సర్పంచ్

ఉత్తమ పంచాయతీ అవార్డు స్వీకరణ



కేంద్ర మంత్రి రాజీవ్ రంజాన్ సింగ్, కేంద్ర కార్యదర్శి వివేక్ భరద్వాజ్ నుంచి అవార్డు అందుకున్న సర్పంచ్

పిఠాపురం రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కాకినాడ జిల్లా పిఠాపురం మండలం గోకివాడ సర్పంచ్ కీర్తి హరనాథబాబు పాల్గొన్నారు. ఏపీ నుంచి పది మంది ఉత్తమ సర్పంచ్‌లకు ప్రభుత్వ అతిథులుగా ఎర్రకోట వేడుకల్లో పాల్గొనే అవకాశం లభించగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి హరనాథబాబును ఎంపిక చేశారు. ఎర్రకోట వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఉత్తమ పంచాయతీ అవార్డును కేంద్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి రాజీవ్ రంజాన్ సింగ్, కేంద్ర కార్యదర్శి వివేక్ భరద్వాజ్ నుంచి ఆయన అందుకున్నారు.

పిఠాపురంలో హోరాహోరీగా రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

పిఠాపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం పాతబస్టాండు వద్ద గల మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరుగుతున్న పదోవ రాష్ట్రస్థాయి జూనియర్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి, పిఠాపురం బాస్కెట్‌బాల్ ప్లేయర్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీల్లో రెండో రోజు రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన బాలబాలికల జట్లు తలపడ్డాయి. ఫ్లడ్ లైట్ల వెలుగులో జరుగుతున్న పోటీలను తిలకించేందుకు క్రీడాకారులు భారీగా తరలివచ్చారు. అసోసియేషన్ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు.


పోటీల్లో తలపడుతున్న గుంటూరు, తూర్పుగోదావరి జిల్లా బాలుర జట్లు

బిక్కవోలులో పిచ్చికుక్క స్వైర విహారం

ఎనిమిదిమందికి గాయాలు

బిక్కవోలు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులో శుక్రవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసి ఎనిమిది మందిని కరచింది. వారు వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి ప్రథమ చికిత్స చేయించుకున్నారు. ఇందులో ఆరుగురిని కుక్క తీవ్రంగా కరవడంతో అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పిచ్చికుక్కను స్థానికులు కొట్టి హతమార్చారు.


గ్రామస్తుల చేతిలో హతమైన పిచ్చికుక్క


అనపర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

నిండుశోకంతో 'అర్బయిన్'

నగరంలో రక్త తర్పణం అర్పించిన ముస్లింలు


ఫీర్‌కు పూజలు చేస్తున్న భక్తులు

మామిడికుదురు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఇమామ్ హుస్సేన్, అతని 72 మంది పరివారం కర్బలా పుణ్యభూమిలో వీరమరణం పొందిన సంఘటనను పురస్కరించుకుని 40 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రతి ఏడాది నిర్వహించే అర్బయిన్ కార్యక్రమం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం నగరంలో శుక్రవారం నిండుశోకంతో జరిగింది. ముస్లింలు హుస్సేన్ హుస్సేన్ అంటూ బ్లేడులు, గొలుసులతో గుండెలు బాదుకుంటూ ఇమామ్ హుస్సేన్, అతని పరివారానికి రక్తతర్పణం అర్పించారు. మంజలే కర్బల నుంచి ఫీర్‌ను తీసి గుర్రంపై ఊరేగిస్తూ మాతం చేస్తూ మంజిలే కర్బలా వరకు ఊరేగింపు నిర్వహించారు. పలువురు భక్తులు పీర్‌ను దర్శించుకుని పూజలు చేశారు. నౌహాలు ఆల పిస్తూ ఒంటెలపై హమారీలను ఊరేగించారు. ఈ సందర్భంగా మంజిలే కర్బలా జరిగిన మ జ్లీస్‌లో మత ప్రబోధకుడు కర్బలా పుణ్యభూమిలో ఇమామ్ హుస్సేన్, అతని పరివారం వీరమరణం జరిగిన సంఘటనను భక్తులకు వివరించగా భక్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ వీరమరణం పొందిన వారికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాలన్నీ గురుహే తాజదారే పురాత్ ఆధ్వర్యంలో జరిగాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ప్రసాదం అందించి భోజన సదుపాయాలు కల్పించారు.


రక్తం చిందిస్తున్న ముస్లిం భక్తులు

కోడి పందాలపై దాడులు

14 మంది అరెస్ట్

రూ.3700 నగదు, 3 కోళ్లు, 12 బైకులు స్వాధీనం

అనపర్తి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలం పెడపర్తి శివారులో కోడి పందాల శిబిరంపై శుక్రవారం అనపర్తి పోలీసులు దాడులు నిర్వహించారు. పెడపర్తిలో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి పందాలు నిర్వహిస్తున్న 14 మం దిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.3700 నగదు, 3 కోళ్లు, 12 బైకులు స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఐ శ్రీనునాయక్ తెలిపారు.


పెడపర్తిలో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కుళ్లిన స్థితిలో యువకుడి మృతదేహం

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

రాజమహేంద్రవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం మహాకాళేశ్వర దేవాలయం సమీపంలోని రైతు బజారు వెనుక గోడ పక్కన శుక్రవారం యువకుడి మృతదేహం కుళ్లిన స్థితిలో లభ్యం కావడం కలకలం రేపింది. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రైల్వే స్టేషన్‌లో సమోసాలు అమ్ముకునే సతీశ్‌కుమార్‌గా సంబంధీకులు గుర్తించారని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ శివ గణేశ్ తెలిపారు. వివరాల ప్రకారం.. సతీశ్ కుమార్ (22) ధవళేశ్వరం ఐటీసీఎల్ కాలనీ(వాంబే గృహాలు)లో తల్లిదండ్రులతో కలిసి నివాసం ఉంటున్నాడు. రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో సమోసాలు అమ్ముతుంటాడు. ఈనెల 8న రాత్రి 12.30గంటల సమయంలో టీవీ పెట్టడంతో తండ్రి మందలించాడు. దీంతో కోపంగా ఇంటి నుంచి బయటకు వచ్చేశాడు. తర్వాత బంధువులు 3రోజులు వెతికినా ఫలితం లేకపోవడంతో 11న ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ రోజు రాత్రి ఇంటి నుంచి బయటకు వచ్చేసిన తర్వాత సతీష్ రైల్వేస్టేషను ప్రాంతం నుంచి తెల్ల వారుజామున స్నేహితుడి ఫోనుతో అన్నయ్యకు ఫోన్ చేయగా ఇంటికి వెళ్లిపో అని అన్నయ్య చెప్పా డు. దాంతో ఫోన్ కట్ చేశాడు. కాగా సుమారు 10 అడుగుల ప్రహరీకి అవతల తుప్పల్లోకి సతీష్ మృతదేహం ఉంది. జన సంచారం లేకపోవడంతో ఎవరికీ కనిపించలేదు. దుర్వాసన వస్తుండడంతో స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. దుస్తులు, చెప్పుల ఆధారంగా సతీశ్ అని సం బంధీ కులు గుర్తుపట్టారు. అయితే సతీష్‌పై బెది రించి డబ్బులు దోచుకోవడం వంటి కేసులు వన్‌టౌన్, త్రీటౌన్‌లో ఉన్నాయి. గంజాయి కేసులు కూడా ఉన్నా యని చెప్తున్నారు. సతీశ్ ఇంటి నుంచి బయటకు వచ్చేసి కనబడకుండాపోయిన పోయిన నాటి నుంచీ అతడి స్నేహితులు సతీశ్, సూరి ఆచూకీ కూడా తెలి యడంలేదని స్థానికులు చెప్తున్నారు.



సత్యదేవుడి సన్నిధిలో సినీ దర్శకుడు చందూ మొండేటి పూజలు

అన్నవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం కాకినాడ జిల్లాలో అన్నవరం సత్యదేవుడి సన్నిధిలో శుక్రవారం తండేల్ సినిమా దర్శకుడు చందూ మొండేటి స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు అన్నవరం దేవస్థానం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంటా విష్ణు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆయనకు వేద పండితులు వేదాశీర్వచనం అందించారు.


సత్యదేవుడి దర్శనం అనంతరం చందూ మొండేటి

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం



పిఠాపురం పాడా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న పాడా ప్రాజెక్టు డైరెక్టర్ చైత్రవర్షిణి



డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీఎంహెచ్‌వో











కాకినాడ: జాతీయ పతాకావిష్కరణ చేసిన జ్యోతుల నవీన్, చిత్రంలో కొండబాబు, పేరాబత్తుల, చిక్కాల, సామర్లకోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప, పిఠాపురంలో జనసేన పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, పిఠాపురం టీడీపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ, కాకినాడ మండల కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పంతం నానాజీ

'జిల్లాకు ఎంఎస్ నాయకర్ పేరు పెట్టాలి'

తాళ్లరేవు,ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): జిల్లాకు మల్లాడి సత్య లింగనాయకర్ పేరుపెట్టాలని అగ్నికుల క్షత్రియ సంఘం నాయకురాలు పొన్నమండ రామలక్ష్మి డిమాండ్ చేశారు.

వారాహి అమ్మవారి ఆలయ ఇన్‌ఛార్జి ఈవోగా సౌజన్య

కాకినాడరూరల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి):కొవ్వూరు వారాహి అమ్మవారి ఆలయ ఇన్‌ఛార్జి ఈవోగా శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం ఈవో సౌజన్య బాధ్యతలు స్వీకరించారు.

పారిశుధ్య కార్మికులకు సత్కారం

సర్పవరం జంక్షన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): తిమ్మాపురం పంచాయతీ కార్యాలయంలో 35మంది పారిశుధ్యకార్మికులను సర్పంచ్ బి.సత్యనారాయణ శుక్రవారం సత్కరించారు.

'పాదగయ'కు పోటెత్తిన భక్తులు

పిఠాపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం సందర్భంగా పిఠాపురంలోని పాదగయ క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. పాదగయలోని రాజరాజేశ్వరీదేవి, పురుహూతికాఅమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రావణ శుక్రవారం నోము ఆచరించారు. ఆలయ ఈవో జగన్మోహన శ్రీనివాస్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో..

టీటీడీ నిర్వహణలో పిఠాపురం పట్టణంలోని పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ వేదపండితులు రామకృష్ణాచార్యులు,నరసింహాచార్యులు పూజలు నిర్వహించగా టీటీడీ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సందీప్ పర్యవేక్షణలో వరలక్ష్మి వ్రతాలు చేశారు.

విరవలో..

పిఠాపురం రూరల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): విరవ బజారువీధి దుర్గమ్మఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరగ్గా మహిళలకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ కాకినాడ జిల్లా ఇన్‌చార్జి నేదునూరి జయలక్ష్మి పసుపు, కుంకుమ, చీర, రవిక, గాజులు సమకూర్చారు.



మువ్వన్నెల జెండా రెపరెపలు

కాకినాడ కలెక్టరేట్లో...

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయజెండాను కలెక్టర్ షాన్‌మోహన్ ఆవిష్కరించారు. అనంతరం మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేసీ రా హుల్‌మీనా,ట్రైనీ కలెక్టర్ మనీషా, డీఆర్వో వెంకట్రావు, ఏవో రామ్మోహన్, డీఎస్‌వో సత్యనారాయణరాజు, వికాస పీడీ లచ్చారావు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో..

కార్పొరేషన్(కాకినాడ),ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్రోద్యమ నాయకుల స్ఫూర్తిని ప్రతిఒక్కరూ ఆచరణలో పెట్టి విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన అన్నారు. కాకినాడ శారదదేవి గుడి సమీపంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. మేనేజర్ సీతారామరాజు అధ్యక్షతన కార్యక్రమంనిర్వహించారు. కమిషనర్ భావన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉత్తమ సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులు, అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎస్ఈ పి.వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

కాకినాడ క్రైం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ బిందుమాధవ్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జెండా వందనం చేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విశేషసేవలందించిన 18మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవా పతకాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

జీజీహెచ్‌లో: జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. ఉత్తమసేవలందించిన సిబ్బందికి జ్ఞాపికలను, ప్రశంసాపత్రాలను అందజేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్ పద్మనాభన్ శ్రీనివాసన్, యమున పాల్గొన్నారు.

ఆర్ఎంసీలో: కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ అత్తలూరి విష్ణువర్ధన్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జెండా వందనం చేశారు. ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ శశి, డాక్టర్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో కార్యాలయంలో: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో జె.నరసింహనాయక్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండా ఎగరవేశారు. విశేష సేవలందించిన సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

టీడీపీ జిల్లా కార్యాలయంలో..

కాకినాడ సిటీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): టీడీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీపేరాబత్తుల రాజశేఖర్, చిక్కాల రామచంద్రరావు, సుంకర పావని తిరుమలకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, జిల్లా ప్రొఫెషనల్ వింగ్ ఛైర్మన్ వనమాడి మోహన వర్మ, కాకినాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బచ్చు శేఖర్ పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో..

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు, కాకినాడ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు చెక్కా నూకరాజు అధ్యక్షత వహించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాంబాబు, పీసీసీ సభ్యుడు కుక్కల పోతురాజు, జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్ సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

ఎన్జీవో హోంలో..

ఏపీఎన్జీవో హోంలో ఉమ్మడితూర్పుగోదావరి ఎన్జీవో అసోసియేషన్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు అధ్యక్షతన వేడుకలు జరిగాయి. జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, ఉపాధ్యక్షుడు సరెళ్ల చంద్రరావు, కార్యనిర్వాహక కార్యదర్శి యేరుబండి రామకృష్ణ పాల్గొన్నారు.

ఐఎన్‌టీయుసీ కార్యాలయం వద్ద...

జిల్లా ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏపీ, తెలంగాణ ఐఎన్‌టీయుసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరిరాజు, సుందరయ్యభవన్‌వద్ద కె.వీరబాబు అధ్యక్షతన జరిగిన సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు జాతీయ జెండాను ఎగుర వేశారు. కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మల్లిబాబు జాతీయ జెండా ఎగుర వేశారు.

జేఎన్టీయూకేలో..

జేఎన్టీయూకే, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూకలో వర్సిటీ స్టూడెంట్ ఆఫైర్స్ డైరెక్టర్ ఎ.కృష్ణమోహన్ పర్యవేక్షణలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించగా ఉపకులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ జాతీయజెండాను ఆవిష్కరించి ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. రెక్టార్ సుబ్బారావు, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, ఓఎస్డీ, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

సామర్లకోటలో..

సామర్లకోట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుల గురించి నేటి తరానికి తెలియజెప్పాలని ఎమ్మెల్యే చినరాజప్ప అన్నారు. సామర్లకోట ప్రభుత్వాస్పత్రి ఆవరణలో జాతీయపతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.అమల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడారు. మెరుగైన వైద్యసేవలందిస్తున్నడెంటల్‌డాక్టర్ డి.ప్రవీణ, ఇతర వైద్యసిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సామర్లకోట తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి, ఎంపీడీవోకార్యాలయంలో ఎంపీడీవో కరక హిమ మహేశ్వరి, విస్తరణ శిక్షణ కేంద్రంలో ప్రిన్సిపాల్ ప్రసాదరావు, పోలీస్‌స్టేషన్‌లో ట్రాఫిక్ ఎస్ఐ గరగారావు, రైల్వేస్టేషన్ ఆవరణలో స్టేషన్ సూపరింటెండెంట్ రమేష్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మున్సిపల్‌కార్యాలయంలో గాంధీ విగ్రహానికి ఛైర్‌పర్సన్ సునేత్రాదేవి పూలమాలవేయగా కమిషనర్ శ్రీవిద్య జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఏడీబీరోడ్డులోని ఎంపీ సానా సతీష్ క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి మేకా లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో విశ్రాంత ప్రొఫెసర్ మెహెర్ గంగాధర్ జాతీయజెండా ఆవిష్కరించారు.

పెద్దాపురంలో..

పెద్దాపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పెద్దాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చినరాజప్ప, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీరమణి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీహరిరాజు, డీఎల్పీవో కార్యాలయంలో డీఎల్పీవో ఎం.బాలమణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వి.మౌనిక, ఎంపీడీవోకార్యాలయంలో ఎంపీడీవో శ్రీలలిత పతాకావిష్కరణ చేయగా మాదిరెడ్డి ఉషారాణి పాల్గొన్నారు. వ్యవసాయశాఖలో ఏడీఏ నల్లి దైవకుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో ఉషారాణి, యున్సిప ల్ కార్యాలయంలో వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌తో కలిసి మున్సిపల్ ఛైర్మన్ బొడ్డుతులసి మంగతాయారు పతాకావిష్కరణ చేశారు.

పిఠాపురంలో..

పిఠాపురం,ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పిఠాపురం ఏరియా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాడా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.చైత్రవర్షిణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయం,జూనియర్ కళాశాల, ఉన్నతపాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. పట్టణంలోని జనసేన కార్యాలయంతోపాటు బాలికల గురుకుల పాఠశాల, బాలికోన్నత పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు జాతీయపతాకాలను ఎగురవేశారు. పిఠాపురంలోని కోర్టుల ప్రాంగణంలో 12 అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి జాతీయపతాకాన్ని ఎగురవేయగా, మునిసిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి, కమిషనరు నామ కనకారావు, ప్రభుత్వాస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు గోపాలకృష్ణ, సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీనివాస్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ రమాదేవి జాతీయ పతాకాలను ఎగురవేశారు.

గొల్లప్రోలులో..

గొల్లప్రోలు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నగరపంచాయతీ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ గంధ్రేటి మంగతాయారు, బాలికోన్నత పాఠశాలలో జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు గోపాలకృష్ణ, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అరిగెల అచ్చియ్యమ్మ, ఎంపీడీవో కర్రి స్వప్న జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. గొల్లప్రోలు పట్టణంలోని మాధురి విద్యాలయలో చిన్నారులు దేశనాయకుల వేషధారణలో అలరించారు. జాతీయ పతాకంతో పిరమిడ్ ఆకారంలో నిలుచున్నారు.

కరపలో..

కరప, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కరప మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, ఎంఈవో కార్యాలయంలో జడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్, వేళంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి శ్రీనివాసనాయక్, నడకుదురు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి, మార్కెటింగ్ డీడీ టి.శ్రీనివాసులు, ఏడీఏ కార్యాలయంలో ఏడీఏ కె.బాబూరావు, వేళంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వాణి, కరప ప్రాంతీయ పశువైద్యశాలలో ఏడీ ఎన్‌జేఎస్ సురేష్‌బాబు,జి.బావారంలో సర్పంచ్‌లసమాఖ్య మండలఅధ్యక్షుడు రొక్కాల గణిరాజు.. కూరాడ, వేములవాడ, కరప, జడ్.బావారం, పెనుగుదురు సొసైటీల్లో ఛైర్మన్లు వెలుగుబంట్ల సూరిబాబు, దూడల నారాయుడు, భవానీ శంకర్, గంటా వీరన్నచౌదరి, రెడ్డిపల్లి నారాయణరావులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కరప హైస్కూల్‌లో పదోతరగతి ఫలితాల్లో మొదటి ఐదుస్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 1983-85 బ్యాచ్ విద్యార్థులు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. సిరిపురం గ్రామం ఎంపీపీ స్కూల్లో ఓం సాయి మెరైన్ కంపెనీ వారి సహకారంతో సర్పంచ్ నున్న వీర వెంకట సత్యనారాయణ శుక్రవారం 10మంది విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఆయా వేడుకల్లో ఎంపీడీవో మట్టపర్తి అనుపమ, ఎంఈవో-2 పత్తి సత్యనారాయణ, వైస్ఎంపీపీలు పాట్నీడి భీమన్న, బొమ్మిడి వీరరాఘవులు, డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావు, ఏవో బీఎల్ నరసింహం, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రాయి ప్రభాకరరావు, ఆర్ఐ పవన్, సర్వేయర్ రూప పాల్గొన్నారు.

కాకినాడ రూరల్‌లో..


సర్పవరంజంక్షన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర్యంకోసం ప్రాణత్యాగం చేసిన దేశభక్తులు, అమరవీరులత్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని ఎమ్మెల్యే పంతం నానాజీ కోరారు. శుక్రవారం రమణయ్యపేట మండల కార్యాలయ ఆవరణలో ఆయన జాతీయపతాకాన్నిఆవిష్కరించారు. మండలస్థాయిలో ఉత్తమ సేవలందించిన నేమాం ఫీల్డ్‌అసిస్టెంట్ గోపి, అనితతోపాటు 15మందికి ప్రశంసాపత్రాలను అందించారు. ఎంపీపీ అనంతలక్ష్మి, ఎంపీడీవో పసుపులేటి సతీష్‌పాల్గొన్నారు. సర్పవరం జంక్షన్‌లో తహసీల్దార్ ఎస్ఎల్ఎన్ కుమారి,రూరల్ పోలీసు సర్కిల్ కార్యాల యంలో సీఐ డీఎస్ చైతన్యకృష్ణ, సర్పవరం పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో బి.పెద్దిరాజు, తిమ్మాపురం అక్కా ఎంఎస్ఎన్ పీజీ క్యాం పస్‌లో ప్రిన్సిపాల్ ప్రశాంతశ్రీ, వాకలపూడిలో ఉమా మనోవికాస కేంద్రంలో సంస్థ ఈడీ ఎస్‌పీ రెడ్డి ఆధ్వర్యంలో, ఏపీఐఐసీ కాలనీలో వాకర్స్ జిల్లా గవర్నర్ అడబాల రత్నప్రసాదరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

తాళ్లరేవులో..

తాళ్లరేవు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): తాళ్లరేవు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాయుడు సునీత, తహసీల్దార్ పి.త్రినాధరావు ప్రభుత్వ పాఠశాలలు, హైస్కూల్లో స్కూల్ కమిటీ ఛైర్మన్లు, గ్రామపంచాయతీలు, సీహెచ్‌సీ ఆస్పత్రిల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. బీసీ కార్పరేషన్ రాష్ట్ర డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షుడు వాడ్రేవు వీరబాబు, మాజీ జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి, సర్పంచ్ పెయ్యల మంగేష్ పాల్గొన్నారు.























కరపలో జెండావందనం చేస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి, జడ్పీటీసీ సుబ్బారావు, ఎంపీడీవో అనుపమ,కాకినాడ: మాట్లాడుతున్న కార్పొరేషన్ కమిషనర్ భావన,కాకినాడలో జాతీయ జెండా ఎగురవేసిన జిల్లా ఎన్జీవో సంఘం నాయకులు, కాకినాడలో జాతీయ పతకానికి సెల్యూట్ చేస్తున్న ఆర్డీవో శ్రీరమణి

వైద్య విద్యార్థికి పురస్కారం



జీజీహెచ్(కాకినాడ), ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఎంబీబీ ఎస్ చివరి సంవత్సరం చదువుతున్న తోట హరికృష్ణ ప్రసాద్‌కు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ విద్యార్థి పురస్కారం దక్కింది. జాతీయ వైద్య సదస్సుల నిర్వహణ, అరెవ్నా నిర్వహణలో ఉత్తమ ప్రతిభ అలాగే కళాశాల నిర్వహణ కార్యక్రమాల్లో రాణించడం తగిన న్యాయకత్వ లక్షణాల పరిధిలో ఈపురస్కారం దక్కింది. ఈపురస్కారాన్ని స్వాతం త్ర్య వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్ విద్యార్థికి అందజేసారు.





కలెక్టర్ నుంచి ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాన్ నుంచి అవార్డు తీసుకుంటున్న తాళ్లరేవు తహసీల్దార్ త్రినాథ్

బెస్ట్ ఆపరేషన్ సెక్షన్‌గా యు.కొత్తపల్లి

కొత్తపల్లి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి):బెస్ట్ ఆపరేషన్ సెక్షన్‌గా ఉప్పాడ కొత్తపల్లి సెక్షన్ విద్యుత్తు కార్యాలయాన్ని విశాఖ ఏపీ తూర్పుప్రాంత విద్యుత్తు సంస్థ ఎంపిక చేసింది. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా శుక్రవారం విశాఖపట్నం ఏపీ తూర్పుప్రాంత విద్యుత్తు సంస్థ సీఎండీ పృథ్వీరాజ్ నుంచి కొత్తపల్లి ఏఈ ఎం.శ్రీనివాస్ అవార్డు అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న ఏఈ శ్రీనివాస్

ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం



ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు

పెద్దాపురం, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి):ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందని ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్ప డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని స్థానిక బస్టాండ్ వద్ద వారు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సూపర్‌సిక్స్‌లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు ఐదు రకాల బస్సుల్లో తమ గుర్తింపు కార్డు (ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఓటర్‌ఐడి) చూపించి రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. మహిళలు ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలతో కలిసి కొంతదూరం బస్సులో ప్రయాణించారు.సిబ్బంది, కూటమినేతలు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక ప్రగతికి దోహదం

పిఠాపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళ ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావులు తెలిపారు. పిఠాపురంలోని ఆర్టీసీ కాంప్లెక్సులో స్త్రీశక్తి కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని వారు శుక్రవారం సాయంత్రం వేర్వేరుగా ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వర్మ మహిళలకు జీరో టికెట్ జారీ చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

తునిరూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రజావసరాలను నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తామని ప్రభుత్వ విప్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. తేటగుంట టీడీపీ క్యాంప్ కార్యాలయంలో 11మందికి రూ.5.32 లక్షల నగదు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో యనమల రాజేష్, సుర్ల లోవరాజు, ఈఅబ్బాయి ఉన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



చింతూరు: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ప్రభావిత గ్రామంలో జాతీయ జెండా ఎగురవేసిన జవాన్లు

రంపచోడవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రంపచోడవరంలో ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయం, జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేటు కోర్టు, డీఎస్పీ కార్యాలయం ఇలా పలు కార్యాలయాల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుభం నొఖ్వాల్, జ్యుడిషల్ మెజిస్ట్రేట్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి మురళీ గంగాధరరావు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ప్రశాంతకుమార్‌లు పతాకావిష్కరణ గావించారు.

చింతూరు (ఆంధ్రజ్యోతి): మండలంలో వాడవాడలా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఐటీడీఏ ప్రాంగణంలో పీవో అపూర్వ భరత్ జాతీయ జెండాను ఎగురవేశారు. డివిజను వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, అధికారులకు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వరరామచంద్రపురం మండలం పత్తిపాకకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు శ్యామల వెంకటరామయ్యను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా, ఏపీఓ జగన్నాధరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నాళ్ళకు అక్కడ ఇరవై గ్రామాల్లో తొలిసారి జాతీయ జెండా రెప రెపలాడింది. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు కంచుకోటలుగా ఉన్న గ్రామాల్లో శుక్రవారం జరిగింది. బీజాపూర్ జిల్లాలో గంజెపర్తి, పూజారి కాంకేర్, కోట్‌పల్లి నారాయణపూర్ జిల్లా కుతుల్, బెడ్మకోట్, పద్మకోట్, కందుల్నార్, నెలంగూర్, పంగూర్, రైనార్, సుక్మా జిల్లా నల్కాటోంగ్, ఉస్కవాయ తదితర మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో వందలాది జవాన్లు గ్రామస్తుల సమక్షంలో జాతీయ జెండాలను ఎగుర వేశారు.

మోతుగూడెం (ఆంధ్రజ్యోతి): లోయర్ సీలేరు కాంప్లెక్స్‌లో మోతుగూడెం చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో డి.చిన కామేశ్వరరావు, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఓ అండ్ యం, లోయర్ సీలేరులో జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో వి.కిరణ్, (అడ్మినిస్ట్రేషన్) జె.ఏ.ఓ, కె .సూర్యనారాయణ, డిఏవి.ప్రధాన ఉపాధ్యాయులు రఘురాం, జాన్ విజయ్, పవన్ పాల్గొన్నారు. మోతుగూడెం గ్రామ సచివాలయంలో పంచాయతీ సెక్రెటరీ జి.మోహన్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఆకేటి సీత జాతీయ జెండాను ఎగరవేశారు. టీడీపీ ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరికాయలు కొట్టారు. మోతుగూడెం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ కే సా దిక్ జెండా ఎగరవేశారు. మోతుగూడెం ప్రాథమిక ఆసుపత్రిలో వైద్యురాలు ప్రజ్ఞ జెండా ఎగరవేశారు. మోతుగూడెం తెలుగు నాడు యూనియన్ లో జాజుల రత్నాకర్ జెండా వందనం చేశారు. మోతుగూడెం మార్కెట్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగు తమ్ముళ్ళు, టీడీపీ ఎంపీటీసీ వేగి నాగేశ్వరావు జెండా ఎగరవేశారు.టీడీపీ నేత ఓలయ్య శ్రీను ఉన్నారు.

వీఆర్‌పురం (ఆంధ్రజ్యోతి): రేఖపల్లిలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కారం లక్ష్మి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సరస్వతి, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్‌వో ఎస్.రామకృష్ణ, ఏఎస్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు, వెలుగు కార్యాలయంలో ఎంఎంఎస్ ఛైర్మెన్ పాయం లక్ష్మి, రేఖపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ పూనెం సరోజిని, వీఆర్‌పురం జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల ఛైర్మెన్ ముత్యాల శంకర్‌రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, మాజి జడ్పీటీసీ ముత్యాల రామారావు, మామిడి రాజు, బీరక సూర్యప్రకాష్‌రావు, ఆచంటి శ్రీను, పాయం రామారావు, సర్పంచ్ షులి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

మారేడుమిల్లి (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఎంపీపీ చార్ల లలిత కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలువురు మాట్లాడుతూ విలీన ప్రాంతంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలుచేసి మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ఉంచాలని ఆకాంక్షించారు. ఎంపీడీవో తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, జడ్పీటీసీ గొర్లె బాలాజీబాబు, వైస్ ఎంపీపీ లక్కొండ రవికుమార్, అధికారులున్నారు.

దేవీపట్నం (ఆంధ్రజ్యోతి): ఇందుకూరుపేట, ఫజుల్లాబాద్, శరభవరం, దేవారం, ఇందుకూరు వన్, పెద్దపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలు ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎటపాక (ఆంధ్రజ్యోతి): ఎటపాకలోని ప్రభుత్వ కార్యాలయాలు, జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల, జవహర్ నవోదయ విద్యాలయం, పోలీస్ స్టేషన్, గ్రామ సచివాలయాల్లో వేడుకలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఓఎస్డీ జగదీష్ అడహళ్లీ జెండా ఆవిష్కరణ చేశారు. ఎటపాక మండలం గౌరిదేవిపేట పీహెచ్‌సీ డాక్టర్ దేవీనాగ్ ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ నుంచి ఉత్తమ సేవాపురస్కారం అందుకున్నారు.

రాజవొమ్మంగి (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాయలం వద్ద ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, తహశీల్దార్ కార్యలయం వద్ద తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, పోలీసుస్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గౌరీ శంకర్, రాజవొమ్మంగి జడీప పాఠశాలలో ఛైర్మన్ మరిచెర్ల శ్రీనివాసు జెండాలను ఎగురవేశారు.

కూనవరం (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయంలో జగన్నాథరావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్, కోతలగుట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ మహేష్ బాబు జెండా ఎగరవేశారు.

ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



రంపచోడవరంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిరీషదేవి

రంపచోడవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన ఉచిత బస్సు ప్రయాణ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్టీ శాసనసభ కమిటీ ఛైర్మన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. శుక్రవారం రంప చోడవరం ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ ఉచిత బస్ సర్వీస్‌ను ప్రారంభించారు. మన్యంలో దాదాపుగా అన్ని మండలాలకు ఆర్టీసీ బస్ సర్వీసులు నడుస్తున్నాయని, ఆయా సర్వీసులలో మహిళలు ఈ ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం మహిళలతో కలిసి ఎమ్మెల్యే, అధికారులు, నాయకులు ప్రయాణించారు. కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహా చలం, సబ్ కలెక్టర్ శుభం నొఖ్వాల్, మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూ రమేష్, కోసూరి కాశీ విశ్వనాథ్, టీడీపీ పరిశీలకుడు కె.శ్రీనివాసయాదవ్ తదితరులున్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన నాయకులు, అధికారులు

పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు





జగ్గంపేటలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ, ఏలేశ్వరంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యప్రభ



తునిరూరల్: తేటగుంటలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే దివ్య



శంఖవరంలో

జగ్గంపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జగ్గంపేటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యార్థులు జాతీయగీతాలు ఆలపించారు. జగ్గంపేట పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, కార్యదర్శులు పాల్గొన్నారు. అగ్రికల్చర్ ఏడీ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్, అగ్నిమాపక కేంద్రం వసతి గృహాలుతో పాటు సచివాలయాలతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలో పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, బీఆర్ అంబేడ్కర్, బాలికల గురుకుల పాఠశాలలో జాతీయజెండాలను ఆవిష్కరి ంచారు. కార్యక్రమాల్లో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడపా భరత్, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, టీడీపీ మండలాధ్యక్షుడు జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బి.శ్రీనివాస్, వేములకొండ జోగారావు, ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రత్తిపాడు (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడులో మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆవిష్కరించి ప్రసంగించారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీడీవో కుమార్‌బాబు, ఎంఈవోలు వి.రాజబాబు, వై.అచ్చిరాజు నాయకులు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ప్రత్తిపాడు కోర్టు వద్ద జడ్జి ఎల్.గోపినాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా బార్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు, పూర్వ బార్ అధ్యక్షులు చలంకూరి రామకృష్ణ, పల్లా వీర్రాజు, బుగతా శివ, న్యాయవాదులు పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ లక్ష్మీకాంతం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆసుపత్రి వద్ద సూపరింటిండెంట్ డాక్టర్ సౌమ్య మైకేల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వెలుగుల నాని, బొల్లు వెంకటేశ్వరరావు ఆసుపత్రి సిబ్బందికి స్వీట్లు పంపిణీచేశారు.

ఏలేశ్వరం (ఆంధ్రజ్యోతి): నగర పంచాయతీ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో జరిగిన వేడుకలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, నగర పంచాయితీ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

తునిరూరల్ (ఆంధ్రజ్యోతి): తేటగుంట టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడితో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య జాతీయ జెండాను ఎగరవేశారు. తుని మున్సిపల్ కార్యాలయంలో, కూటమి కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి వందనం చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్, తుని మున్సిపల్ ఛైర్ పర్సన్ నార్ల భువన సుందరి, మాజీ ఛైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ, సీనియర్ నేత మోతుకూరి వెంకటేష్, టీడీపీ తుని పట్టణ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు పాల్గొన్నారు. తుని ప్రకాష్ విద్యానికేతన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎస్‌బీఐ తుని రీజినల్ మేనేజర్ ప్రసాదరావు జాతీయ పతాకం ఆవిష్కరించారు.

శంఖవరం (ఆంధ్రజ్యోతి): శంఖవరం కేజీబీవి పాఠశాలలో టీడీపీ సీనియర్ నేత పర్వత సురేష్, నెలిపూడి సచివాలయంలో బద్ది రమణ, కత్తిపూడి ఉన్నత పాఠశాలలో స్కూల్ కమిటీ ఛైర్మెన్ సురేష్ జెండా ను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో వెన్నా శివ, కీర్తి సుభాష్, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

రౌతులపూడి (ఆంధ్రజ్యోతి): మండల గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. బలరామపురం,రౌతులపూడి హైస్కూల్లో ఛైర్మన్లు యగదాసు హరిబాబు, షేక్ సలీమ్ జెండాలను ఎగురవేశారు.

కోటనందూరు (ఆంధ్రజ్యోతి): తహశీల్దార్ కార్యాలయంలో పీ.సత్యనారాయణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లగుడు శ్రీనివాస్‌రావు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వెలగా వెంకటకృష్ణారావు, కోఆపరేటివ్ సొసైటీలో పెనుముచ్చు నాగేశ్వరరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

గండేపల్లి (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రరావు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఇతర సంస్థల్లో జాతీయ వందనం చేశారు. మురారి పాఠశాలలో వేడుకల్లో ఉప సర్పంచ్ జాస్తీ వసంత్ పాల్గొన్నారు. ఆదిత్య యూనివర్సిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

తొండంగి (ఆంధ్రజ్యోతి): 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య సమర ఘట్టాలను స్మరించుకున్నారు. రావికంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర యూడీసీ రాజాల రాజకుమారి, బెండపూడి హార్టికల్చర్ అసిస్టెంట్ మేరీ కమల ప్రియలకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. వైద్యాధికార్లు రవికుమార్, భారతి, గ్రామ కార్యదర్శి రాజబాబు అభినందించారు.

కిర్లంపూడి (ఆంధ్రజ్యోతి): మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, ఎంపీడీవో హరికృష్ణ, కిర్లంపూడి సొసైటీ ఛైర్మన్ కుర్ల చినబాబు, జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, తూము కుమార్, గండే రాయుడు, పాటంశెట్టి నాగేశ్వరరావు, కిర్లంపూడి పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ సతీష్, రామచంద్రపురంలో జగ్గంపేట జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ జెండా ఆవిష్కరణ చేశారు.



365 అడుగుల జెండాతో ర్యాలీ

రౌతులపూడి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రౌతులపూడిలో ఓం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 365 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఫౌండేషన్ సభ్యుడు సుర్ల శ్రీను పాల్గొన్నారు.

'శ్రీ ప్రకాష్'లో వేడుకలు

తునిరూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తుని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇం డియా తుని రీజినల్ మేనేజర్ పి.ప్రసాద్ రావు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గౌరవ అతిథిగా డాక్టర్ బంగారు రాజు హాజరయ్యారు.



శ్రీప్రకాష్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న దృశ్యం

సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు





తునిలో మహిళలతో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే దివ్య, ప్రత్తిపాడు: బస్సులో టికెట్ విధానం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

తునిరూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఉచిత బస్సు ప్రయాణాన్ని తునిలో ఆనందోత్సవాల మధ్య ఆమె శుక్రవారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ఉచిత ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. తుని నుంచి తేటగుంట వరకు టికెట్ తీసుకుని ప్రయాణం చేశారు. మహిళలతో కలిసి జయకేతనం చూపిస్తూ టీడీపీ జెండాను ఎగరేస్తూ ఎమ్మెల్యే దివ్య బస్సులో కూర్చుని ముందుకు సాగారు.

ఏలేశ్వరం (ఆంధ్రజ్యోతి): రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా ముఖమంత్రి చంద్రబాబు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. శుక్రవారం ఆర్టీసీ డిపో ఆవరణలో మహిళలలతో కలిసి ఉచిత బస్సును ప్రారంభించి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ అలమండ సత్యవతి, కౌన్సిలర్లు అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపి, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, మహిళలు ఉన్నారు.



జగ్గంపేటలో ఉచిత బస్సు టికెట్‌ను మహిళకు అందజేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రత్తిపాడు (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్ద శంకర్ల పూడి గ్రామానికి శుక్రవారం రాత్రి ఉచిత బస్సు చేరుకుంది. ఏలేశ్వరం డిపో నుంచి మండలంలోని పెద్ద శంకర్లపూడి గ్రామం వరకు నడిపిన ఈ ఉచిత బస్సులో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కూడా ప్రయాణించారు. గ్రామాల్లో మహిళల ఉచిత బస్సుకు స్థానిక మహిళలు ఘన స్వాగతం పలికారు. టీడీపీ నాయకులు యాళ్ల జగదీష్ వరుపుల రామకృష్ణ, మిర్యాల శ్రీను మంతెన వెంకటరమణ, ఇళ్ల అప్పారావు, జువ్విన తిరుపతిరావు, దలే నవీన్ తదితరులు పాల్గొన్నారు

జగ్గంపేటరూరల్ (ఆంధ్రజ్యోతి): జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. మహిళ ప్రయాణికులకు స్త్రీ శక్తి పేరిట పెట్టిన ఉచిత బస్సు పథకంపై వివరించారు. ఉచిత బస్సు పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.

కనకదుర్గకు వెండి వస్తువుల బహూకరణ



అమ్మవారికి నూతన వెండి వస్తువులను అలంకరిస్తున్న కమిటీ సభ్యులు

జగ్గంపేట రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం సందర్భంగా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె.కొత్తూరులో కనకదుర్గమ్మ అమ్మవారికి రూ.2 లక్షలతో నూతన వెండి వస్తువులను గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు బహూకరించారు. మెడలో హారం, వడ్డానం, బొట్లు వస్తువులను అందజేశారు. ఛైర్మన్ నకిరెడ్డి శివ, నకిరెడ్డి మాదేశ్వర రావు, మోటూరీ వెంకటరమణ, బుదిరెడ్డి సుబ్బారావు, గుడుపు నాగేశ్వరరావు తదితరులున్నారు.

ప్రత్తిపాడు ఆసుపత్రి అభివృద్ధికి కృషి

అభివృద్ధి కమిటీ సభ్యుడు కొండలరావు



ఆసుపత్రి వద్ద కేక్ కట్ చేస్తున్న కొండలరావు

ప్రత్తిపాడు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సహకారంతో అన్ని విధాలా కృషి చేస్తామని ఆ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు వెలుగుల కొండలరావు(నాని) చెప్పారు. శుక్రవారం ఆసుపత్రి సూపరింటిండెంట్ సౌమ్య మైకేల్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో వెలుగుల జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి నాని వైద్యులు ఆసుపత్రి సిబ్బందికి పంపిణీ చేశారు. నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రముఖులు యాళ్ళ జగదీష్, అంబటి వల్లభరావు, గోపిశెట్టి శ్రీనివాస్, ముత్యాల రాంబాబు, యాళ్ళ విశ్వేశ్వరరావు నానిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

లిబరేషన్ కార్యకర్తలు బైక్ ర్యాలీ

ప్రత్తిపాడు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సీపీఐ ఎంఎల్ లిబరేషన్ కార్యకర్తలు శుక్రవారం చింతలూరు, పోతులూరు, లంపకలోవ గ్రామాల్లో మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలనే నినాదాలు చేశారు. రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తున్నారని వీటిని కాపాడుకోవడానికి ప్రజల్లో చైతన్యం అవసరమన్నారు. కార్యక్రమంలో లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మానుకొండ లచ్చబాబు, మండల కార్యదర్శి తాడి లక్ష్మణరావు, చిన్నం అర్జునుడు, దుమ్మల సింహాచలం, చంటి తదితరులున్నారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు

తునిరూరల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలో టి.తిమ్మాపురం విష్ణుపురం గ్రామంలో ఉన్న శ్రీ మహా విష్ణు దేవాలయంలో శ్రావణ మసం సందర్భంగా శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఆలయ పోల్నాటి శేషగిరిరావు దంపతులు ఆధ్వర్యంలో భక్తులకు పూజ నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అర్చకులు రేగడమిల్లి ప్రదీప్ శర్మ నేతృత్వంలో పూజా విధానం నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వనదుర్గ ఆలయంలో చండీహోమం

అన్నవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రత్నగిరి క్షేత్రరక్షకిగా వనదుర్గ ఆలయంలో శుక్రవారం చండీహోమం ఘనంగా జరిగింది. ఉదయం 9గంటలకు పండితులు గణపతిపూజతో కార్యక్రమం ప్రారంభించారు. అమ్మవారికి చండీ,సప్తసతి పారాయణలు, మూలమంత్రజపములు పఠించారు. 11గంటలకు పవిత్ర హోమగుండంలో సుగంధద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. చతుర్వేదపండితుల వేదాశీర్వచనాల అనంతరంభక్తులకు తీర్థప్రసాదాలందజేశారు.

'39 సారా రహిత గ్రామాలు'

ప్రత్తిపాడు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో 39 సారా రహిత గ్రామాలు గుర్తించామని ఎక్సైజ్ సీఐ పి. శివప్రసాద్ చెప్పారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఉన్న ప్రత్తిపాడు, కిర్లంపూడి,శంఖవరం, ఏలేశ్వరం మండలాల్లో నవోదయం 2.0లో భాగంగా 39 సారా ప్రభావిత గ్రామాలను సారా రహిత గ్రామాలుగా గుర్తించామని తెలిపారు.

పవన్‌ను కలిసిన తుమ్మలపల్లి

జగ్గంపేట ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్‌ను జగ్గంపేట జనసేన ఇన్‌చార్జ్ తుమ్మలపల్లిరమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు.



పవన్‌కు బొకే అందజేస్తున్న తుమ్మలపల్లి